TELTEL/2021/81079

అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం ఎడిటర్ : అనిల్ కుమార్

CIRCULATED FROM TELANGANA AND ANDRAPRADESH

సంపుటి : 4 సంచిక: 141 శుక్రవారం ఏప్రిల్ 19,2024 పేజీలు 16 వెల :6/-

హైదరాబాద్ CIRCULATED FROM TELANGANA AND ANDRAPRADESH

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

అక్షర విజేత

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231

## కారు ఢీకొని భారాస నాయకుడి దుర్మరణం




# తెలుగు రాష్ట్రాల్లో నామినేషన్లు షురూ

## నామినేషన్ వేసిన కీలక నేతలు



అక్షరవిజేత, స్టేట్ బ్యూరో
తెలుగు రాష్ట్రాల్లో నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. తొలిరోజు వివిధ పార్టీలకు చెందిన కీలక నేతలు భారీ ర్యాలీలతో ఆర్వో కార్యాలయాల వద్దకు చేరుకుని నామినేషన్ పత్రాలను సమర్పించారు. దీంతో అక్కడ కోలాహలం నెలకొంది. ఉదయం 11 గంటల నుంచి నామినేషన్లను కార్యాలయాల్లో రిటర్నింగ్ అధికారులు స్వీకరిస్తున్నారు. ఏపీలోని ఒంగోలు లోక్‌సభ స్థానానికి తెదేపా అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కర్నూలు ఎంపీ అభ్యర్థిగా బస్తిపాడు నాగరాజు (తెదేపా), విజయవాడ పశ్చిమ శాసనసభ స్థానానికి భాజపా తరపున కేంద్ర మాజీ మంత్రి సుజనాచౌదరి నామినేషన్లు వేశారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి (తెదేపా), బుట్టా రేణుక (వైకాపా), శ్రీశైలం అభ్యర్థిగా శిల్పా చక్రపాణిరెడ్డి (వైకాపా).. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి (తెదేపా), ఎన్టీఆర్ జిల్లా గన్నవరం అభ్యర్థిగా యార్లగడ్డ వెంకట్రావు (తెదేపా) నామినేషన్ పత్రాలను ఆర్వోకి సమర్పించారు. తెలంగాణలో మల్కాజిగిరి లోక్‌సభ స్థానానికి భాజపా తరపున మాజీ మంత్రి ఈటల రాజేందర్ నామినేషన్ వేశారు. మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిగా డీకే అరుణ (భాజపా), నల్గొండ లోక్‌సభ అభ్యర్థిగా శానంపూడి సైదిరెడ్డి (భాజపా) నామినేషన్లు దాఖలు చేశారు. భువనగిరి స్థానానికి ప్రజావాణి పార్టీ అభ్యర్థిగా లింగిడి వెంకటేశ్వర్లు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను ఆర్వోకు అందజేశారు.

## డీఎస్సీ అభ్యర్థులకు గుడ్ న్యూస్.. టీ-సాట్ ప్రత్యేక తరగతులు



అక్షరవిజేత, స్టేట్ బ్యూరో
తెలంగాణలో డీఎస్సీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు గుడ్‌న్యూస్. ఈ పరీక్షలపై అవగాహన కల్పించేలా టీ-సాట్ నెట్‌వర్క్ ప్రత్యేకంగా లైవ్ తరగతులు నిర్వహిస్తోంది. ఏప్రిల్ 18 నుంచి 9 రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం 11గంటల నుంచి 12 గంటల వరకు నిపుణ ఛానల్‌లో వివిధ సబ్జెక్టులపై అవగాహన తరగతులు కొనసాగుతాయని టీ-శాట్ సీఈవో బి.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

## ఏపీ, తెలంగాణకు సాగర్ నీటి విడుదలపై కేఆర్ఎంబీ ఉత్తర్వులు



అక్షరవిజేత, ఏపీ స్టేట్ బ్యూరో
వేసవిలో తాగునీటి అవసరాల కోసం కృష్ణానది యాజమాన్య బోర్డు నీటి విడుదల ఉత్తర్వులు జారీ చేసింది. ఏప్రిల్ 12న జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా బోర్డు ఉత్తర్వులు ఇచ్చింది. నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని నాగార్జునసాగర్‌లో 500 అడుగుల వరకు నీటిని వినియోగించుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. 500 అడుగుల వరకు సాగర్‌లో 14.195 టీఎంసీల వరకు నీటి లభ్యత ఉంది. అందులో ఏపీకి 5.5 టీఎంసీలు కేటాయించారు. మిగిలిన నీరు హైదరాబాద్ సహా ఇతర జిల్లాల తాగునీటి అవసరాల కోసం వినియోగానికి తెలంగాణకు అనుమతిచ్చారు.తిసభ్య కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా బోర్డు ఉత్తర్వులు ఇచ్చింది. నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని నాగార్జునసాగర్‌లో 500 అడుగుల వరకు నీటిని వినియోగించుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. 500 అడుగుల వరకు సాగర్‌లో 14.195 టీఎంసీల వరకు నీటి లభ్యత ఉంది. అందులో ఏపీకి 5.5 టీఎంసీలు కేటాయించారు. మిగిలిన నీరు హైదరాబాద్ సహా ఇతర జిల్లాల తాగునీటి అవసరాల కోసం వినియోగానికి తెలంగాణకు అనుమతిచ్చారు. నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని పూర్తిగా తాగునీటి అవసరాల కోసమే నీటిని వినియోగించుకోవాలని కేఆర్ఎంబీ స్పష్టం చేసింది.




## బెయిల్ కోసం.. కేజ్రీవాల్ మామిడి పండ్లు, స్వీట్లు తింటున్నారు: ఈడీ



అక్షరవిజేత, స్టేట్ బ్యూరో
: మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసు లో అరెస్టయిన దిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం తిహాడ్ జైల్లో ఉన్నారు. అయితే, ఆరోగ్య కారణాలు చూపించి ఈ కేసులో బెయిల్ పొందేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తాజాగా ఆరోపించింది.డయాబెటీస్ ఉన్నప్పటికీ చక్కెర ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను ఆయన రోజూ తీసుకుంటున్నారని పేర్కొంది.డయాబెటీస్ ఉన్నప్పటికీ చక్కెర ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను ఆయన రోజూ తీసుకుంటున్నారని పేర్కొంది.చక్కెర స్థాయిల్లో తీవ్ర హెచ్చుతగ్గులు ఉన్న నేపథ్యంలో తన రెగ్యులర్ డాక్టర్‌ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంప్రదించేందుకుచక్కెర స్థాయిల్లో తీవ్ర హెచ్చుతగ్గులు ఉన్న నేపథ్యంలో తన రెగ్యులర్ డాక్టర్‌ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంప్రదించేందుకు కోర్టులో పిటీషన్ దాఖలు చేశారు.దీనిపై న్యాయస్థానం గురువారం విచారణ జరిపింది. దిల్లీ సీఎం అభ్యర్థనను వ్యతిరేకించిన ఈడీ.. మిగతా 2 పేజీలో

## పదేళ్లలో తెలంగాణకు భాజపా ఏం చేసిందో చెప్పాలి: పొన్నం ప్రభాకర్



## సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఫిర్యాదు.. కేసీఆర్ అన్న కుమారుడిపై మరో కేసు



అక్షరవిజేత, స్టేట్ బ్యూరో
మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ అన్న కుమారుడు కన్నారావుపై మరో కేసు నమోదైంది. ఆయనతో పాటు ఐదుగురిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. తనను బెదిరించి డబ్బు తీసుకున్నట్లు ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వారిపై ఫిర్యాదు చేశాడు. గెస్ట్‌హౌస్‌లో నిర్బంధించి దాడి చేశారని అందులో పేర్కొన్నాడు.ఓ సమస్య పరిష్కారం కోసం కన్నారావు వద్దకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి విజయవర్ధన్ రావు వెళ్లారు. ఓ సమస్య పరిష్కారం కోసం కన్నారావు వద్దకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి విజయవర్ధన్ రావు వెళ్లారు. కన్నా రావుకు పరిచయస్తురాలైన నందిని.. ఆయనకు తెలిపింది. మిగతా 2 పేజీలో








అక్షర విజేత
శుక్రవారం ఏప్రిల్ 19,2024
హైదరాబాద్

# సినీనటుడు రఘుబాబు కారు ఢీకొని భారాస నాయకుడి దుర్మరణం

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, ఏపీ స్టేట్ బ్యూరో :
సినీనటుడు రఘుబాబు కారు ఢీకొని నార్కట్‌పల్లి–అద్దంకి రహదారి నల్గొండ జిల్లా కేంద్రంలో భారాస నాయకుడు మృతిచెందారు. టూటౌన్ ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ పట్టణంలోని శ్రీనగర్ కాలనీకి చెందిన భారాస పట్టణ కార్యదర్శి సందినేని జనార్దన్‌రావు(48) సమీపంలోని లెప్రసీకాలనీ ప్రాంతంలో ఉన్న తన వ్యవసాయ క్షేత్రం వద్దకు బుధవారం సాయంత్రం వాకింగ్ కోసం పానగల్ బైపాస్ మీదుగా ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. వ్యవసాయ క్షేత్రం వద్ద యూటర్న్ తీసుకుంటున్న క్రమంలో హైదరాబాద్ నుంచి గుంటూరుకు కారును స్వయంగా నడుపుతూ వెళ్తున్న రఘుబాబు.. వెనక నుంచి ద్విచక్రవాహనాన్ని బలంగా ఢీకొట్టారు. దీంతో జనార్దన్‌రావు ఎగిరి డివైడర్ మీద పడ్డారు. తల, ఛాతి భాగంలో బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. ఆయనకు కుమార్తె, కుమారుడు ఉన్నారు. జనార్దన్‌రావు భార్య నాగమణి ఫిర్యాదుతో రఘుబాబును అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసినట్లు సీఐ డానియేల్ తెలిపారు.

# పదేళ్లలో తెలంగాణకు భాజపా ఏం చేసిందో చెప్పాలి: పొన్నం ప్రభాకర్



అక్షరవిజేత, ఏపీ స్టేట్ బ్యూరో
రాష్ట్రానికి పదేళ్లలో భాజపా ఏం చేసిందో చెప్పాలని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. భారాస మాజీ ఎంపీ వినోద్‌కుమార్ ఏం చేశారో చెప్పాలన్నారు. గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, రైతులకు బోనస్ తప్పకుండా ఇస్తామన్నారు. కరీంనగర్ జిల్లా అలుగునూరులో నిర్వహించిన కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికల సన్నాహక భేటీలో ఆయన మాట్లాడారు. పదేళ్లలో మాజీ సీఎం కేసీఆర్ రూ.7 లక్షల కోట్లు అప్పులు చేశారని విమర్శించారు. కేసీఆర్ దుర్మార్గ పాలనకు భాజపా కూడా సహకరించిందన్నారు. వేములవాడ, కొండగట్టు, కాళేశ్వరం, ధర్మపురికి 'ప్రసాద్ పథకం' నిధులు ఇవ్వలేదని విమర్శించారు.

### గడ్డం వంశీని గెలిపించండి: శ్రీధర్‌బాబు

పెద్దపల్లి లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ వందలమంది యువతకు ఉపాధి కల్పించారని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. భవిష్యత్‌లో మరింతమందికి ఉపాధి కల్పిస్తారని హామీ ఇచ్చారు. జగిత్యాల జిల్లా ధర్మపురిలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాసేవ చేయాలనే సంకల్పంతోనే వంశీ కృష్ణ రాజకీయాల్లోకి వచ్చారని, ట్రస్టు తరపున విద్యార్థులను ఆదుకుంటానని తనతో చెప్పారన్నారు. అత్యధిక మెజార్టీతో వంశీని గెలిపించేందుకు పార్టీ కార్యకర్తలంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# డీఎస్సీ అభ్యర్థులకు గుడ్ న్యూస్.. టీ-సాట్ ప్రత్యేక తరగతులు

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, ఏపీ స్టేట్ బ్యూరో :
తెలంగాణలో డీఎస్సీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు గుడ్‌న్యూస్. ఈ పరీక్షలపై అవగాహన కల్పించేలా టీ–సాట్ నెట్‌వర్క్ ప్రత్యేకంగా లైవ్ తరగతులు నిర్వహిస్తోంది. ఏప్రిల్ 18 నుంచి 9 రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం 11గంటల నుంచి 12 గంటల వరకు నిపుణ ఛానల్‌లో వివిధ సబ్జెక్టులపై అవగాహన తరగతులు కొనసాగుతాయని టీ–శాట్ సీఈవో బి.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. మ్యాథమేటిక్స్, సైన్స్, బయాలజీ, కెమిస్ట్రీ, ఇంగ్లిష్ తదితర సబ్జెక్టులపై ప్రసారమయ్యే ఈ లైవ్ ప్రోగ్రామ్స్‌ను మరుసట రోజు విద్య ఛానల్‌లో సాయంత్రం 6 గంటల నుంచి పునఃప్రసార మవుతాయ ని పేర్కొన్నారు. డీఎస్సీ పోటీ పరీక్షలు రాసేవారు తమ సందేహాలను ఫోన్ కాల్ ద్వారా చర్చలో పాల్గొని నివృత్తి చేసుకోవచ్చున్నారు. ఇందుకోసం 040–23540326, 23540726 నంబర్లతో పాటు టోల్‌ఫ్రీ నంబర్ 1800 825 4039ను సంప్రదించవచ్చని సూచించారు.

### రైల్వేలో 4,660 పోలీస్ ఉద్యోగాలు.. దరఖాస్తులు మొదలయ్యాయ్..

తెలంగాణలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోంది. ఇటీవల సవరించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 20 వరకు ఆన్‌లైన్‌లో అప్లికేషన్లు స్వీకరిస్తారు. ఈ పరీక్షలు జులై 17 నుంచి 31 వరకు ఆన్‌లైన్‌లో నిర్వహించనున్నారు. రాష్ట్రంలో మొత్తం 11,062 ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేస్తుండగా.. వీటిలో 2,629 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు, 727 భాషా పండితులు, 182 పీఈటీలు, 6,508 ఎస్జీటీలు, స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి 220 స్కూల్ అసిస్టెంట్, 796 ఎస్జీటీ ఉద్యోగాలు ఉన్నాయి.

# బెయిల్ కోసం.. కేజ్రీవాల్ మామిడి పండ్లు, స్వీట్లు తింటున్నారు: ఈడీ

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, ఏపీ స్టేట్ బ్యూరో :
మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసు లో అరెస్టయిన ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం తిహాడ్ జైల్లో ఉన్నారు. అయితే, ఆరోగ్య కారణాలు చూపించి ఈ కేసులో బెయిల్ పొందేందు కు ఆయన ప్రయత్నిస్తున్నారని ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ తాజాగా ఆరోపించింది. డయాబెటీస్ ఉన్నప్పటికీ చక్కెర ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను ఆయన రోజూ తీసుకుంటున్నారని పేర్కొంది. చక్కెర స్థాయిల్లో తీవ్ర హెచ్చుతగ్గులు ఉన్న నేపథ్యంలో తన రెగ్యులర్ డాక్టర్‌ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంప్రదించేందుకుచక్కెర స్థాయిల్లో తీవ్ర హెచ్చుతగ్గులు ఉన్న నేపథ్యంలో తన రెగ్యులర్ డాక్టర్‌ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంప్రదించేందుకు కోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. దీనిపై న్యాయస్థానం గురువారం విచారణ జరిపింది. ఢిల్లీ సీఎం అభ్యర్థనను వ్యతిరేకించిన ఈడీ.. ఆయనపై కీలక ఆరోపణలు చేసింది. "ఇంటి భోజనానికి కేజ్రీవాల్‌కు అనుమతి ఉంది. దీంతో ఆయన తనకు నచ్చిన ఆహారం తీసుకుంటున్నారు. టైప్–2 డయాబెటీస్‌తో బాధ పడుతున్నప్పటికీ చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండే అరటిపండు, మామిడి పండ్లు, స్వీట్లు, ఆలూ పూరీ వంటివి తింటున్నారు. ఇలాంటివి తింటే షుగర్‌లెవల్స్ పెరుగుతాయని ఆయనకు తెలుసు. ఆరోగ్య కారణాల కింద బెయి ల్ పొందడం కోసం ఆయన ఉద్దేశపూర్వకం గానే ఇలా చేస్తున్నారు" అని దర్యాప్తు సంస్థ కోర్టుకు తెలిపింది. జైల్లో రోజుకు రెండుసార్లు కేజ్రీవాల్ షుగర్ లెవల్స్‌ను వైద్యులు చెక్ చేస్తున్నారని ఈడీ జైల్లో రోజుకు రెండుసార్లు కేజ్రీవాల్ షుగర్ లెవల్స్‌ను వైద్యులు చెక్ చేస్తున్నారని ఈడీ వెల్లడించింది. ఏప్రిల్ 1వ తేదీన జైలుకు తరలించిన రోజుతో పోలిస్తే ఇప్పుడు ఆయన చక్కెరస్థాయిలు రెట్టింపు అయినట్లు పేర్కొంది. అయితే ఈడీ ఆరోపణలను సీఎం తరఫు న్యాయవాది ఖండించారు. ఆయనకు ఇంటి భోజన సదుపాయం నిలిపివేసేందుకే ఇలా కుట్రపూరిత ఆరోపణలు చేస్తున్నారని వాదించారు. దీనిపై ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం జైల్లో కేజ్రీవాల్ తీసుకుంటున్న భోజనంతో పాటు ఆయన డైట్ ఛార్ట్‌పై శుక్రవారం లోపు నివేదిక ఇవ్వాలని తిహాడ్ జైలు అధికారులను ఆదేశించింది. 2021–22 నాటి ఢిల్లీ మద్యం విధానంలో జరిగిన అవకతవకలకు సంబంధించిన కేసులో మార్చి 21న ఈడీ అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఇటీవల ఆయన జ్యుడీషియల్ కస్టడీని న్యాయస్థానం ఏప్రిల్ 23 వరకు పొడిగించింది.

# సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఫిర్యాదు.. కేసీఆర్ అన్న కుమారుడిపై మరో కేసు

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, ఏపీ స్టేట్ బ్యూరో :
మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ అన్న కుమారుడు కన్నారావుపై మరో కేసు నమోదైంది. ఆయనతో పాటు ఐదుగురిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. తనను బెదిరించి డబ్బు తీసుకున్నట్లు ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వారిపై ఫిర్యాదు చేశాడు. గెస్ట్‌హౌస్‌లో నిర్బంధించి దాడి చేశారని అందులో పేర్కొన్నాడు.
ఓ సమస్య పరిష్కారం కోసం కన్నారావు వద్దకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి విజయవర్ధన్ రావు వెళ్లారు. కన్నారావుకు పరిచయస్తురాలైన నందిని.. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వద్ద నగలు, నగదు ఉన్నాయన్న విషయం ఆయనకు తెలిపింది. సదరు మహిళతో పాటు మరికొంత మందితో కలిసి ఆయన విజయవర్ధన్ రావును గెస్ట్ హౌస్‌లో నిర్బంధించాడు. అతడిని బెదిరించి రూ.60 లక్షల నగదు, 97 తులాల బంగారం దోచుకున్నాడు. తనకు పోలీసు అధికారి భుజంగరావు, ఏసీపీ కట్టా సాంబయ్య తెలుసంటూ కన్నారావు బెదిరించాడని బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి



దర్యాప్తు చేపట్టారు. మన్నెగూడ భూవివాదంలో ఇప్పటికే కన్నారావుపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

# లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయ గందరగోళం: కేసీఆర్

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, ఏపీ స్టేట్ బ్యూరో :
కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత బాగా ఉందని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. తెలంగాణభవన్‌లో పార్టీ లోక్‌సభ అభ్యర్థులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులతో ఆయన సమావేశమయ్యారు. కాంగ్రెస్ నేతలు కొందరు తనతో టచ్‌లో ఉన్నారని, అక్కడ అంతా భాజపా పెత్తనమే నడుస్తోందని వారు చెప్పారని కేసీఆర్ వ్యాఖ్యానించారు. "కాంగ్రెస్‌లోకి వెళ్లిన నేతలు బాధపడుతున్నారు. గతంలో 104 మంది ఎమ్మెల్యేలున్న మన ప్రభుత్వాన్ని కూల్చేందుకే భాజపా ప్రయత్నించింది.. 64 మంది ఎమ్మెల్యేలున్న కాంగ్రెస్‌ను వదిలిపెడుతుందా? లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయంగా గందరగోళం తలెత్తుతుంది. ఏం జరిగినా మనకే మేలు. రాష్ట్రంలో భవిష్యత్ భారాసదే" అని కేసీఆర్ అన్నారు." కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైంది. రానున్న రోజులు మనవే. కాంగ్రెస్ ప్రభుత్వంలో టీమ్ వర్క్ లేదు.. స్థిరత్వం లేదు. ఉద్యమకాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారు. కవితపై ఎలాంటి కేసూ లేదు.. అయినా.. కక్ష కట్టి అరెస్టు చేశారు. భాజపా సీనియర్‌నేత బీఎల్ సంతోష్‌కు నోటీసులు పంపాం. ఆ పార్టీ కేంద్ర కార్యాలయానికి రాష్ట్ర పోలీసులు వెళ్లారు. అందుకే మనపై కక్ష పెంచుకున్నారు. ఇసుక కుంగడం వల్లే మేడిగడ్డ ఆనకట్ట వద్ద సమస్య తలెత్తింది. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు చేసే పరిస్థితిలో మిల్లర్లు లేరు. అన్నింటా ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం మాట అధికారులు వినడం లేదు. కాంగ్రెస్‌ను నమ్మడం లేదని అసదుద్దీన్ ఓవైసీ



చెప్పారు" అని కేసీఆర్ తెలిపారు.

# గరిష్ఠ ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం: వాతావరణ శాఖ

అక్షరవిజేత, ఏపీ స్టేట్ బ్యూరో :
రాష్ట్రంలో గురు, శుక్రవారాల్లో కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ వడగాల్పులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరిగే సూచనలు ఉన్నాయని వెల్లడించింది. రాగల మూడు రోజులు కొన్నిజిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. శనివారం ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి .హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరిగే సూచనలు ఉన్నాయని వెల్లడించింది. రాగల మూడు రోజులు కొన్నిజిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. శనివారం ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడొచ్చని వాతావరణ కేంద్రం వివరించింది. నిన్న ..మన్నార్ గల్ఫ్ నుంచి దక్షిణ తెలంగాణ వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో కొనసాగిన ద్రోణి.. గురువారం కోమరిన్ ప్రాంతం నుంచి అంతర్గత తమిళనాడు, రాయలసీమ మీదుగా దక్షిణ తెలంగాణ వరకు విస్తరించినట్లు వాతావరణ సంచాలకులు తెలిపారు. ప్రస్తుతం సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో కొనసాగుతోందని తాజాగా ఓ ప్రకటన విడుదల చేశారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
శుక్రవారం ఏప్రిల్ 19,2024
హైదరాబాద్

STAY CONNECTED
SUBSCRIBE ENABLE NOTIFICATION

# కమలం గుర్తుకు ఓటు వేసి బిజెపి ఎంపీ అభ్యర్థిని గెలిపించండి

## -మోడీ పరిపాలననే దేశానికి శ్రీరామరక్ష

## -నీతి నిజాయితీ గల వ్యక్తి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

## -ధరూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎం రమేష్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ధారూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎం రమేష్ అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా ధరూర్ మండల పరిధిలోని హరిదాసు పల్లి గ్రామంలో ధారూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎం రమేష్ బిజెపి నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలననే దేశ ప్రజలు కోరుకుంటున్నారని, ప్రతి ఒక్కరు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపి పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి నీతి నిజాయితీ కల వ్యక్తి అని, ప్రజల గురించి నిత్యం ఆలోచించే వ్యక్తి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అని అన్నారు. మోడీ పరిపాలన దేశానికి శ్రీరామ రక్ష అని రమేష్ అన్నారు. కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం చాలా అవసరమని ఆయన అన్నారు. గతంలో ప్రపంచంలో భారతదేశం ఆర్థికంగా పదవ స్థానంలో ఉండేదని, మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదవ స్థానానికి చేరుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్ విశ్వనాథం, కృష్ణ,జిల్లా ఉపాధ్యక్షులు వివేకానంద రెడ్డి, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచార వాహనాలు ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే "డాక్టర్ మెతుకు ఆనంద్"



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
చేవెళ్ల బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ప్రచార వాహనాలను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ప్రారంభించారు.గురువారం తన నివాసం వద్ద చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ప్రచార వాహనాలను జెండా ఊపి వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్"ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సైనికులుగా పనిచేసే కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ వికారాబాద్ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్ రమణ, పిఎసిఎస్ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, నాయకులు మల్లేశం, బాబు చౌహన్, శీను, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల మద్దతు బిజెపి పార్టీకే

## కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి, ఎం ఎస్ పి జిల్లా మహిళా అధ్యక్షురాలు పుష్పరాణి మాదిగ



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
మాదిగల మద్దతు బిజెపి పార్టీకే ఉంటుందని ఎం ఎస్ పి వికారాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు పుష్ప రాణి పేర్కొన్నారు. గురువారం ఎంఎస్పి మహిళా అధ్యక్షురాలు పుష్ప రాణి ఆధ్వర్యంలో వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కన్నే లాల్ బాగ్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకంణకు అనుకూలంగా ఉన్న బిజెపి పార్టీకే మాదిగల మద్దతు ఉంటుందని ఆమె అన్నారు. మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం బిజెపి పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తున్నామని అన్నారు. మాదిగలు అందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపి పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి వికారాబాద్ మండల ఇన్చార్జ్ గుమ్మడి మల్లేశం, మహిళా విభాగం ఇంచార్జ్ పద్మమ్మ మాదిగ, అనంతమ్మ మాదిగ, మానేమ్మ మాదిగ, ఎంఎస్పి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధైర్య సాహసాలు ప్రదర్శించిన ఎస్ఐ కొండలరావు.

## లీకైన వంటగ్యాసును అదుపులోకి తెచ్చిన ఎస్ఐ.



అక్షర విజేత తల్లాడ:
తల్లాడలోని కొత్తగూడెం రోడ్ లో ఆదిత్య రైస్ మిల్ సమీపంలోని షేక్. మున్నీకు చెందిన ఇంట్లో గురువారం మధ్యాహ్నం వంటింట్లో గ్యాస్ లీక్ అయింది. గమనించిన ఇంటి యజమానులు మంటలను ఆర్పేందుకు అనేక ప్రయత్నాలు చేశారు. అయినప్పటికీ మంటలు అదుపులోకి రాకపోవడంతో పాటు గ్యాస్ పేలిద్దనే భయంతో భయాందోళనలో లబోదిబోమంటున్నారు. వెంటనే ఈ విషయాన్ని తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ కొండలరావుకు సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ హుటాహుటీనా అక్కడకు చేరుకొని ఆ మంటల్లో గ్యాస్ ను అన్ లాక్ చేసి మంటలను అదుపులో వచ్చే విధంగా చర్యలు తీసుకున్నారు. గ్యాస్ పేలుతుందేమోననే భయంతో ప్రజలు, అక్కడికి వచ్చిన వారెవరు గ్యాస్ బంద్ చేసేందుకు లోపలకు వెళ్లలేదు. ఎస్సై ధైర్య సాహసాలతో ముందుకెళ్లి అక్కడున్న గ్యాస్ ను బంద్ చేసి పూర్తిగా గ్యాస్ లీక్ కాకుండా చర్యలు తీసుకున్నారు. దీంతో ఇల్లు యజమానులు ఎస్సైకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారితోపాటు స్థానికులు కూడా ఎస్సైను అభినందనలు తెలిపారు. ధైర్య సాహసాలతో ముందుకు వచ్చిన ఎస్సైకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

# ఐఎస్ఐ విద్యుత్ పరికరాలనే వాడాలి: జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీ దాస్



గద్వాల:
గృహాలు వ్యాపార సముదాయాలు నిర్మించేవారు ఐఎస్ఐ మార్కు గల విద్యుత్ పరికరాలను వాడాలని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీ దాస్ తెలిపారు.గురువారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాలలో నిర్వహిస్తున్నారు. 1944 ఏప్రిల్ 14వ తేదీన ముంబై విక్టోరియా డాక్టర్లు ఒక నౌకకు అగ్నిప్రమాదం సంభవించి విధి నిర్వహణలో అసువులు బాసిన 66 మంది అగ్నిమాపకశాల సిబ్బంది స్మారకార్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20 వరకు దేశవ్యాప్తంగా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అగ్నిమాపక శాఖ అగ్ని ప్రమాద సమయంలోనే కాకుండా వరదలు రోడ్డు ప్రమాదాలు రైలు ప్రమాదాలు భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూడా ప్రజలకు సేవ చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. ప్రమాదంలో ప్రకృతి వైపరీత్యాలలో ప్రాణ నష్టం జరగకుండా కాపాడుట మా ప్రధాన కర్తవ్యం అన్నారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు 101 కు సమాచారం మీ పేరు ఫోన్ నెంబర్ మరియు ప్రమాదం జరిగిన ప్రదేశం అడ్రస్ తమకు ఇవ్వాలన్నారు. గృహాలలో వంట ఇంటిలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఐఎస్ఐ ఎలక్ట్రికల్ వైరింగ్ పరికరాలని ఉపయోగించాలన్నారు. వంటింటి క్రింద పై భాగాలలో గాలి వెలుతురు ఉండేటట్లు చూడాలన్నారు. గ్యాస్ వాడకం పూర్తయిన వెంటనే రెగ్యులేటర్ ఆపివేయాలని గ్యాస్ లీక్ అవుతున్నట్టు సమాచారం వస్తే వెంటనే రెగ్యులేటర్ వాల్ ఆపివేయాలన్నారు. ఆ సమయంలో ఎలక్ట్రిక్ స్విచ్లు వేయరాదని తెలిపారు. గోదాములో గిడ్డంగులు తాత్కాలిక నిర్మాణాలు పందిళ్లు లో జాగ్రత్తలు వహించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రైతులు జాగ్రత్త వహించి గడ్డివాములను ఒకే చోట కాకుండా కనీసం 30 అడుగుల దూరంలో వేసుకోవాలన్నారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది గౌస్ పాషా, రామ్ దాస్, లక్ష్మీ నాయక్, ప్రకాష్ రెడ్డి, బుగ్గన, నాగరాజు, రాజశేఖర్ మైనుద్దీన్, శంకర్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బాలుని డెత్ మిస్టరీ వెలుగులోకి



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం పసిగం గ్రామంలోని పులాజి బాబా ఆశ్రమంలో అంతు చిక్కని డెత్ మిస్టరీ వెలుగులోకి వచ్చింది ఆశ్రమ అవరణంలో గతంలో మరణించాడని చెప్పి పాతిపెట్టిన సులువ రిషి (10) సంవత్సరాల బాలుని డెత్ మిస్టరీ పై స్థానిక పోలీసులు ఫోరెన్సిక్ నిపుణులచే రి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గురువారం అధికారులు వెలికి తీస్తున్నారు

# గద్వాల: కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ మల్దకల్ మండల అధ్యక్షుడు

## కండువా కప్పి ఆహ్వానించిన - జెడ్పి చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య..



అక్షర విజేత గద్వాల బ్యూరో:
గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శేషంపల్లి నర్సింహులు జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరుగు తుందని,నిరుపేద ప్రజల సంక్షేమ పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు శేషం పల్లి నర్సింహులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు తిమ్మప్ప,లత్తిపురం వెంకట్రామిరెడ్డి, నాగేంద్ర యాదవ్, రాధాకృష్ణ, భాస్కర్ యాదవ్,పెదొడ్డి రామకృష్ణ, తుమ్మల నర్సింహులు,డి.ఆర్,శ్రీధర్,నంబర్ నర్సింహులు, మోహన్ యాదవ్ తదితరులు ఉన్నారు

విజేత
శుక్రవారం ఏప్రిల్ 19,2024
హైదరాబాద్



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE
ENABLE
NOTIFICATION



# ఆయిల్ ఫామ్,వరి వేద సాగు పై క్షేత్ర ప్రదర్శన

## వేద సాగు వల్ల కూలీల ఖర్చు పెట్టుబడి ఖర్చు తగ్గించుకోవచ్చు- మండల వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి

అక్షర విజేత గజ్వేల్ :-(మార్కుక్ )

మర్కుక్ మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో వేద సాగు మరియు ఆయిల్ పామ్ తోటల పైన సిద్దిపేట జిల్లా ఫర్టిలైజర్ దుకాణాల డీలర్లకు క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డా.టి. నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ వరిలో వేద సాగువలన రైతుకు పెట్టుబడి ఖర్చు కూలీల ఖర్చు తగ్గడంతో పాటు సరైన సమయంలో విత్తనం వేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందని, సాధారణ పద్ధతితో పోలిస్తే దిగుబడి కూడా 2 నుంచి 3 క్వింటాలు ఎక్కువగా వస్తుందని తెలియజేశారు. పంటకాలం 7 నుంచి 10 రోజులు తగ్గుతుందని తెలియజేశారు. ఆయిల్ ఫామ్ పంట సాగు గురించి మాట్లాడుతూ ఒక ఎకరా వరి సాగుకు అవసరమైన నీటితో 4 ఎకరాల పామాయిల్ పంటను సాగు చేయవచ్చు అని తెలియజేశారు. రైతులు నీటి యాజమాన్యం ఎరువుల యాజమాన్యం మరియు పురుగుల యాజమాన్యంలో తగిన జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. వాతావరణాన్ని బట్టి మొక్కల పాదులలో తగినంత తేమ ఉండేలా నీరు అందించాలని, ఆయిల్ పామ్ చెట్టు నాటిన 14 నెలల నుండి పూతకు వస్తాయని చెట్టు తొలి దశలో వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి చెంది నీరు పోషకాలు గ్రహించి చెట్టు బాగా పెరగాలంటే ఈ పూల గుత్తులను వెంటనే తుంచివేయాలని సూచించారు. ఆయిల్ పామ్ తోటలో మొక్కల మధ్య దూరం ఎక్కువ కనుక, తొలి 3 సంవత్సరాల కాలంలో అంతర పంటలు పండించి రైతులు





ఆదాయం పొందవచ్చునని తెలియజేశారు. 8 సంవత్సరాల తరువాత కోకో ,మిరియాలు వంటి అంతర పంటలను సాగు చేసుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేశీ కోఆర్డినేటర్ శంకర్ రావు, విజయ్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు రజనీకాంత్ మరియు విష్ణువర్ధన్, రైతులు మరియు డీలర్లు పాల్గొన్నారు.

## మెదక్ ఎంపీ గా వెంకట్రాంరెడ్డి గెలుపు ఖాయం రిప్పల స్వామి ముద్దిరాజ్



అక్షర విజేత గజ్వేల్ :-

రాబోయే ఎంపీ ఎన్నికల్లో మెదక్ ఎంపీ అభ్యర్థి గా ఎమ్మెల్సీ వెంకట్రా%శీ% రెడ్డి గెలుపు ఖాయమని ముద్ధపూర్ బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రిప్పల స్వామి ముదిరాజ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ రాబోయే ఎంపీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి అఖండ విజయం ఖాయమని బిజెపి కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని బిజెపి మాటలకే పరిమితమైందని ఆ రెండు పార్టీలు ఓటమి ఖాయమని వెంకట్రాంరెడ్డి సిద్దిపేట కలెక్టర్ గా విధులు నిర్వహించి ఈ ప్రాంత వాసుల కష్టసుఖాల్లో పాలుపంచుకున్న వెంకట్రాంరెడ్డి గెలుపు కోసం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని, అలాగే ఎన్నికల్లో గెలుపొంది డబ్బులు సంపాదించే కోరిక తోటి వెంకటరామిరెడ్డి రావడంలేదని సేవాభావంతో రాజకీయాల్లోకి వస్తున్న మనమంతా అండగా ఉండి వారిని గెలిపించే బాధ్యత మనపై ఎంతైనా ఉందని అన్నారు.

తన గెలుపు అనంతరం తన ట్రస్టుని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## బాన్సువాడ నూతన వధూవరులను ఆశీర్వదించిన నియోజకవర్గ ఇంచార్జి, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి

అక్షర విజేత కామారెడ్డి బ్యూరో

వర్ని మండల పరిధిలోని సైద్ పూర్ గ్రామం శ్రీమతి గూగ్లోత్ మీరా బాయి గారి కుమారుడు శ్రీకాంత్ గారి వివాహానికి హాజరై నూతన వధూవరులు శ్రీకాంత్ - రుచిత గార్లకు శుభాకాంక్షలు తెలిపారు బాన్సువాడ పట్టణ కేంద్రంలోని భారత్ గార్డెన్ లో బోర్లం గ్రామం శ్రీ గొబ్బురి భాస్కర్ రెడ్డి కుమార్తె తేజశ్రీ వివాహానికి హాజరై నూతన వధూవరులు తేజశ్రీ - రాజ్ సుభాష్ రెడ్డి ల కు శుభాకాంక్షలు తెలిపారుబాన్సువాడ పట్టణ కేంద్రంలోనిపీఆర్ గార్డెన్ లో పట్టణ వాస్తవ్యులు శ్రీ గోపని నర్సింలు గారి కుమార్తె శ్రీ సాయి ప్రసన్న, హన్మాజీ పెట్ గ్రామం శ్రీ గంగమ్మ గారి రాజయ్య గారి కుమారుడు రవీందర్ గార్ల వివాహానికి హాజరై నూతన వధూవరులు శ్రీ సాయి ప్రసన్న - రవీందర్ గార్లకు శుభాకాంక్షలు తెలిపారు ఈ వివాహాది శుభకార్యాలలో నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిదులు భాస్కర్ రెడ్డి గారి ఉన్నారు



## ఐలాపూర్ గ్రామంలో మురికి కాలువలో పసికందు మృత్తిదేహం కలకలం

అక్షర విజేత కామారెడ్డి బ్యూరో

కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండల్ ఐలాపూర్ గ్రామంలో మురికి కాలువలో పసికందు మృతదేహం కలకలం రేపింది గురువారం ఉదయం గ్రామస్తులు పసికందు మృతదేహాన్ని మురికి కాలువలో గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది



## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం



అక్షర విజేత గజ్వేల్ :-(మార్కుక్ )

చేబర్తి గ్రామంలో పోయిల నర్సమ్మ కొద్దిరోజుల క్రితం మరణించడం జరిగింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న మండల జెడ్పిటిసి ఎంబరి మంగమ్మ రామచంద్రం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మనోధైర్యం కోల్పోవద్దని ధైర్యం చెప్పి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ఎర్ర బాబు అశోక్ , తాజా మాజీ ఉపసర్పంచ్ గుర్రాల స్వామి, బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గ్యార మల్లేశం, ఆత్మ కమిటీ డైరెక్టర్ బబ్బూరి రాముల గౌడ్, రైతు సమన్వయ సమితి కమిటీ అధ్యక్షుడు జాలని బాల్ నరసయ్య, కోయిల్కర్ జయరాం , పోయిల మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## 20న ధరూర్ లో ప్రజా ఆశీర్వాద సభ

## ముఖ్య అతిథిగా హాజరుకానున్న చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

### -ప్రజా ఆశీర్వాద సభను బిజెపి నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలి

### -బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

20న ధరూర్ మండలంలో ప్రజా ఆశీర్వాద సభ ఉంటుందని,ఈ సభను బిజెపి నాయకులు కార్యకర్తలు విజయవంతం చేయాలని బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం రాజేందర్ గౌడ్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిత మాట్లాడుతూ, 20న దారూర్ మండల కేంద్రంలోని ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ప్రజా ఆశీర్వాద సభ జరగనుందని, ఈ సభకు ముఖ్య అతిథిగా బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, చేవెళ్ల ఎంపీ నియోజకవర్గానికి సంబంధించిన నాయకులు హాజరవుతారని అన్నారు. ప్రజా ఆశీర్వాద సభకు బిజెపి నాయకులు కార్యకర్తలు హాజరై విజయవంతం



## రఘునందనరావు నామినేషన్ వేయబోతున్నందున ర్యాలికి బయలుదేరిన మర్కూక్ మండల బీజేపీ నాయకులు

## మెదక్ లో బీజేపీ రఘునందన్ రావు ర్యాలీలో పాల్గొన్నమార్కుక్ మండల బిజెపి నాయకులు

అక్షర విజేత గజ్వేల్ :-(మార్కుక్ )

మర్కూక్ మండల బీజేపీ అధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో గురువారం రోజున మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు నామినేషన్ వేయబోతున్నందున మండల బిజెపి కార్యకర్తలు నాయకులు,బిజెపి నినాదాలతో పెద్ద ఎత్తున ర్యాలికి బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు ను ఎవరు ఆపలేరని గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త నాయకులు పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు ను ఎవరు ఆపలేరని గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త నాయకులు పనిచేస్తామని అన్నారు. మండలంలో బిజెపి కి అధిక మెజార్టీ ఏ లక్ష్యంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సింగం సత్తయ్య,ఉపాధ్యక్షులు తాడురి మహేష్ గౌడ్, మండల మాజీ అధ్యక్షులు రమేష్ గుప్తా,ప్రధాన కార్యదర్శి రాజేందర్ సింగ్ బీసీ మోర్చ అధ్యక్షులు శ్రీనివాస్,ప్రధాన ,కుంట సత్యం,చంద్రం,సంజీవ్ రెడ్డి లింగ భాస్కర్,పుట్ట ఆంజనేయులు,ఓబీసీ నాయకులుసత్యనారాయణ,శ్రీను,దాస్,శ్రీకాంత్ రెడ్డి, బీజేవైఎం నాయకులు పంజా మధు, మహేందర్,కొండ బాలు,నగేష్, మైసిగారి బాలకృష్ణ,శ్రీపాల్ రెడ్డి, కృష్ణమూర్తి, తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు. సత్యనారాయణ,శ్రీను,దాస్,శ్రీకాంత్ రెడ్డి, బీజేవైఎం నాయకులు పంజా మధు, మహేందర్,కొండ బాలు,నగేష్, మైసిగారి బాలకృష్ణ,శ్రీపాల్ రెడ్డి, కృష్ణమూర్తి, తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.











శుక్రవారం ఏప్రిల్ 19,2024
హైదరాబాద్

# హస్తం గుర్తుకు ఓటు వేసి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

## బంగారు మైసమ్మ ఆశీర్వాదం తీసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

### ఇంటింటి ప్రచారం నిర్వహించిన నవాబ్ పెట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు మీనేపల్లి శివ ప్రసాద్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు మీనపల్లి శివప్రసాద్ అన్నారు. గురువారం నవాబు పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు మీనేపల్లి శివప్రసాద్ లతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు బంగారు మైసమ్మ ను దర్శించుకొని ఆమె ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. బంగారు మైసమ్మను దర్శించుకున్న తర్వాత నవాబుపేట్ మండల పరిధిలోని మదన్ పల్లి, కుమ్మరిగూడ గ్రామాలలో గడపగడప ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మీనేపల్లి శివప్రసాద్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీ వ్యాపారస్తుల ఇండ్లపై పోలీసుల దాడులు



అక్షర విజేత ఆదిలాబాద్ ప్రతినిధి:-

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని మెయిన్ మార్కెట్ లో గల వడ్డీ వ్యాపారస్తులపై పోలీసులు దాడులు నిర్వహించారు గురువారం ఉదయం నుండి కాగజ్ నగర్ లో టౌన్ రూరల్ సీఐలు తుత్తూరు కరయ్ రాంబాబు కౌటాల సీఐ షాదీక్ పాషా ల ఆధ్వర్యంలో ఐదు బృందాలు మెయిన్ మార్కెట్ బాలాజీ నగర్ లోని వడ్డీ వ్యాపారస్తుల ఇండ్లలో సోదరాలు నిర్వహించార ఈ సోదాలకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది

# బిజెపి పార్టీలో చేరిన ఎమ్మెల్యే అభ్యర్థి మఠంలా శేఖర్

## పార్టీలోకి ఆహ్వానించిన ధర్మపురి అరవింద్





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : అసెంబ్లీ ఎన్నికల్లో బీ ఎస్పీ పార్టీ తరుపున ఎమ్మెల్యేగా పోటీ చేసిన అభ్యర్థి ఇందల్వాయి మండలం ఎల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ సర్పంచ్ మఠంలా శేఖర్. వంద మంది కార్యకర్తలు, అనుచరులతో గురువారం ఎంపీ ధర్మపురి అరవింద్, జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేశారు. గురువారం ధర్మపురి అరవింద్ కార్యాలయంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ పార్టీలో చేరిన శేఖర్ కు శుభాకాంక్షలు తెలుపుతున్నామని, పనిచేసిన వారికి బిజెపి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని, ఎంపీ ఎన్నికల్లో బాగా పనిచేసే నా గెలుపుకు సహకారం అందించాలని కోరారు. వందమందితో చేరడం సంతోషంగా ఉందని. మోడీ దేశవ్యాప్తంగా చేస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు నచ్చి రావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మఠంల శేఖర్ మాట్లాడుతూ నాడు బీఎస్పీ తరఫున ఎమ్మెల్యేగా పోటీలో నిలిచానని, నేడు దేశ ప్రధాని మోడీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్, జిల్లా బిజెపి అధ్యక్షులు ఆధ్వర్యంలో పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. ఎంపీ ఎన్నికల్లో ధర్మపురి అరవింద్ గెలుపులో భాగస్వామిని అవుతానని అన్నారు. బిజెపి పార్టీ అంటే ముందు నుంచి అభిమానం ఉండేదని, బిజెపితోనే దేశం సుభిక్షంగా ఉంటుందని నమ్మి పార్టీలో చేరుతున్న అన్నారు. కానుల మోహన్ గల్ఫ్ కార్మికుల ప్రెసిడెంట్ గన్నారం, ధర్మేందర్ గల్ఫ్ కార్మికుల కార్యదర్శి, గోవర్ధన్, ప్రవీణ్, రవి, అజయ్, మహేందర్, శ్రావణ్, మహేష్, ధర్మేందర్, గోవర్ధన్, గంగాధర్, నాయిని సుమన్, గంట మోహన్, మఠంల నాగరాజు, రాజేందర్, మోహన్, పల్ల సందీప్, భూమయ్య, పల్లకిషన్, మల్లిపేట ప్రశాంత్, వడ్ల రంజిత్, సుబ్బు, రాజేష్, రవీందర్, సురేష్ పాల్గొన్నారు.

# సుగుణక్కను భారీ మెజార్టీతో గెలిపించండి



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

కొమురం భీం జిల్లా సిర్పూర్ టి నియోజకవర్గం చింతమాన పల్లి మండలం కర్జలి గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ రావి శ్రీనివాస్ తో కలిసి సుగుణక్క తనయుడు ఆత్రం సాయుధ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్



అక్షరవిజేత, పాపన్నపేట

నూతన వధూవరులను గురువారం మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఆశీర్వదించారు. పాపన్నపేట మండలం గాంధారి పల్లి ఎస్ఎస్ ఆర్ గార్డెన్ లో డైరెక్టర్ మత్తమాల నరసింహులు కుమారుడి, ఏల్లాపూర్ గ్రామానికి చెందిన అంజనీ ప్రసాద్ కూతురు, కుర్తివాడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త, మెదక్ కౌన్సిలర్ ఆర్కే శ్రీనివాస్ కుమారుడు వివాహాలకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన గాందారి పల్లి గ్రామానికి చెందిన ఏడుపాయల మాజీ డైరెక్టర్ రంగమ్మళ్ళ సంజీవరెడ్డి కుటుంబాన్ని ఎమ్మెల్యే రోహిత్ రావు పరామర్శించారు.ఎమ్మెల్యే వెంట పాపన్నపేట మండల కాంగ్రెస్ నాయకులు పి ప్రశాంత్ రెడ్డి, పి ప్రభాకర్ రెడ్డి, గోవింద్ నాయక్, ఆవుల గోపాల్ రెడ్డి, ఆకుల శ్రీనివాస్, నరేందర్, మెదక్ మున్సిపల్ చైర్మన్ టి చంద్రపాల్, గూడూరు కృష్ణ, ఏ వెంకటరమణ, కొండా శ్రీనివాస్, కృష్ణ గౌడ్ తదితరులు ఉన్నారు.




# ఏప్రిల్ 24 న శ్రీ గురు పీఠం గూడూరు బాలాలయం లో శ్రీ దత్తాత్రేయ మహాస్వామి మరియు శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహ ప్రతిష్ట .

**శ్రీ గురు వైభవము పుస్తక ఆవిష్కరణ..**

**శ్రీ అవదూతగిరి మహారాజ్ దత్తగిరి ఆశ్రమం పీఠాధిపతులు బంతిపూలు...**

**శ్రీ గురు పీఠం ఫౌండర్ అండ్ చైర్మన్,హైకోర్టు సీనియర్ న్యాయవాది పెద్ద గోని జిన్నారం శివకుమార్ గౌడ్...**



అక్షర విజేత ,శివంపేట.

శాస్త్రుల వెంకటేశ్వర శర్మ శ్రీ గురు పీఠం సర్వాధికార ట్రస్ట్ సభ్యులు నిర్ణయించిన విధంగా ఈనెల 24వ తేదీ రోజున గూడూరు గ్రామం లోని శ్రీ గురు పీఠం బాలాలయంలో శ్రీ దత్తాత్రేయ మహాస్వామి మరియు శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహ ప్రతిష్ట చేయబడుతుంది. శ్రీ దత్తాత్రేయ స్వామి మరియు శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహాలను ఉదయం ఐదు గంటలకు గూడూరు గ్రామంలో నగర సంకీర్తన ప్రారంభించి 6 గంటలకు శ్రీ గురు పీఠం ప్రాంగణంలోని బాలాలయంకు కు చేర్చబడుతుంది. ఈ పరమ పవిత్రమైన కార్యక్రమానికి దత్త స్వరూపులు శ్రీ అవధూత గిరి మహారాజ్ దత్తగిరి ఆశ్రమం బర్దిపూర్ గారిని ఆహ్వానించడం జరిగింది. అదేవిధంగా శ్రీ గురు పీఠం ట్రస్ట్ సభ్యులు మోహన్ రావు గారి ఆధ్వర్యంలో శ్రీ సాయి దర్బార్ నాగారం వారి భక్త బృందం వేద పండితులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది. శ్రీ దత్తాత్రే మహా స్వామి మరియు శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమం తర్వాత అభిషేక అష్టోత్తర గురుపాదుకా స్తోత్రం, పూజా కార్యక్రమం తర్వాత శ్రీ దత్తాత్రేయ మహా స్వామి మరియు శ్రీ షిరిడి సాయిబాబా మూల మంత్రాలతో మరియు త్రిమూర్తుల అవతారమైన జ్ఞానప్రదాత దత్తాత్రేయ స్వామి రుద్ర హెూమము లతో హవనం నిర్వహించబడుతుంది. తదుపరి శ్రీ గురు హారతితో సహా శ్రీ షిరిడి సాయిబాబా మధ్యాహ్న హారతి ఉంటుంది. భక్తులందరికీ ప్రసాద వితరణ శ్రీ షిరిడి సాయిబాబా విభూతి వితరణ మరియు అన్న ప్రసాద్ అన్న ప్రసాద్ వితరణ ఉంటుంది. ఈ కార్యక్రమం సందర్భంగా శ్రీ గురు పీఠం చాటబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ విశ్వ యోగి విశ్వంజి మహారాజ్ గారి కరకములచే నిర్వహించిన శిలాన్యాస చిత్రమాలికలు వార్తలతో కూడిన శ్రీ గురు వైభవము పుస్తక ఆవిష్కరణ ఉంటుంది. మరియు భవిష్యత్తులో శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ నిర్మిస్తున్న శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతసం మరియు శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయాల గురించి భక్తులందరినీ సమిష్టిగా దేవాలయ నిర్మాణంలో పాల్గొనడానికి వీలుగా కొన్ని కార్యక్రమాలను ప్రకటించబడతాయి కావున శివంపేట మండలంలోని భక్తులందరూ విచ్చేసి శ్రీ గురుదేవుల ఆశీస్సులు పొందగలరని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఆహ్వానిస్తుంది.

# జిల్లా కోర్ట్ భవన నిర్మానము కొరకు భూమిని కేటహించాలి

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లో స్పీకర్ ప్రసాద్ కుమార్ ను గురువారం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ వెంకటేష్ లు కలిసి మెమోరండం అందజేశారు. వికారాబాద్ జిల్లా కేంద్రం లో కోర్ట్ భవనం కొరకు సర్వే నెంబర్ 296,302,303,304, 306,లో గల భూమి ఎన్నేపలి పరిధిలో గలా హార్టికల్చర్ భూమి లోనుండి 15 ఎకరాల భూమిని జిల్లా కోర్ట్ నూతన భావన నిర్మాణము కొరకు కేటహించాలని స్పీకర్ ప్రసాద్ కుమార్ ను కోరారు. ఈ కార్యక్రమంలో బార్ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ ఖయ్యుం, న్యాయవాదలు గోవర్ధనరెడ్డి, శ్రీనివాసరావు, బాలయ్య, శంకరయ్య, రవీందర్, పరుశురాం, రాజు, నర్సింలు, అనిల్ కుమార్, సాయిరాం, సంజీవ్, శేఖర్, న్యాయవాదులు



తదితరులు పాల్గొన్నారు.

విజేత
శుక్రవారం ఏప్రిల్ 19,2024
హైదరాబాద్



SUBSCRIBE
ENABLE
NOTIFICATION



## రాముల గుట్ట తండాలో హెూరాహెూరీ గా కుస్తీ పోటీలు.



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
నస్రుల్లాబాద్ మండల పరిధిలో నాచుపల్లి గ్రామం శివారులో రామాలయం ఆలయ ఉత్సవాలలో భాగంగా గురువారము కుస్తీ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కుస్తీ పోటీలో మహారాష్ట్ర కర్ణాటక ప్రాంతాల నుంచి వచ్చిన మల్ల యోధులు తలపడ్డారు . మల్ల యోధుల కుస్తీ పోటీలు ఉత్కాండంగా సాగాయి. ఆటా కుస్తీలు.. మట్టి కురిపించినందుకు తొడగొట్టి సవాల్ చేస్తుంటారు . యువత కేరింతల.. క్రీడగా పేరుపొందిన కుస్తీ పోటీల ప్రారంభమైంది. గెలుపొందిన విజేతకు 2000 రూపాయల నగదును అందజేశారు . ఈ కార్యక్రమంలో రామాలయ ఆలయ కమిటీ సభ్యులు విలేజ్ పెద్దకాపు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి దేవాలయానికి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విరాళం
## దేవాలయ పునఃనిర్మాణం కోసం 250000విరాళం ఇచ్చిన కాట్నపల్లి ఎంపిటిసి



అక్షర విజేత,చొప్పదండి:
చొప్పదండి మండలం కోనేరుపల్లిలో గల శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ పునఃనిర్మాణం నిమిత్తం కాట్నపల్లి ఎంపిటిసి కట్టెకోల లక్ష్మణ్ – తార లు వారి తల్లిదండ్రులు అయిన కీ.శే. కట్టెకోల రాజమ్మ – చంద్రయ్య ల జ్ఞాపకార్థంగా వారు 25000/- రూపాయలను విరాళం గా శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ కమిటీకి అందించారు. వారిపై ఎల్లవేళల శ్రీ వేణుగోపాల స్వామి వారి కృపా కటాక్షములు ఉండాలని కోరారు.

## దుర్కీ గ్రామంలో గడపగడప బీజేపీ ప్రచారం



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
నస్రుల్లాబాద్ పరిధిలో గురువారము
పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా, , దుర్కి , గ్రామంలో, భారతీయ జనతా పార్టీ ప్రచారం , నిర్వహించారు, ఈ ప్రచారంలో, పాల్గొన్న, బిజెపి నాయకులు, వచ్చే ఎన్నికల్లో, బిజెపి అభ్యర్థిని, ఓటు వేసి భారీ మెజార్టీ గెలిపించాలని, ప్రచారం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో, మండల అధ్యక్షుడు సున్నం సాయిలు, కన్వీనర్ గుడుగుట్ట శ్రీనివాస్ , జిల్లా ఉపాధ్యక్షులు పైడిమల్ లక్ష్మీనారాయణ , మండల,ప్రధాన కార్యదర్శి బి నాగరాజు ,ఓబీసీ మోర్చా అధ్యక్షులు లక్ష్మణ్, శక్తి కేంద్రం ఇంచార్జ్ సాయిలు, మండల బిజెపి , నాయకులు, సంజీవ్ బూత్, అధ్యక్షులు, గ్రామస్తులు పాల్గొన్నారు, అనంతరం గ్రామంలో జరిగే ఉపాధి హామీ పనులు, పరిశీలించారు,



## గ్రామ గ్రామాలలో ఇంటింటికి బిజెపి ప్రచారం నిర్వహించిన నాయకులు...

అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:
పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కమలాపూర్ మూసాపేట్ బూరుగుపల్లి కోలపల్లి ఇసుక పాయల తండ. కట్టెల వెంకటాపురం మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట లో గురువారం పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ బిజెపి నాయకులు కరపత్రాలు ఇస్తూ ప్రచారం నిర్వహించారు.గత పది సంవత్సరాల కాలంలో ప్రధానమంత్రి మోడీ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ మరోసారి బిజెపిని గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. జహీరాబాద్ నియోజకవర్గం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు శ్రవణ్ కుమార్ గంగారెడ్డి రాజు బాబు నాయక్. సుభాష్ .భాను.శ్రీహరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులుఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు శ్రవణ్ కుమార్ గంగారెడ్డి రాజు బాబు నాయక్. సుభాష్ .భాను.శ్రీహరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.









# తొలి రోజు రెండు నామినేషన్లు
## నిజామాబాద్ పార్లమెంట్ స్థానానికి ఇద్దరు స్వతంత్రులు నామినేషన్
## రెండో రోజు బిజెపి బిఆర్ఎస్ అభ్యర్థుల తొలి సెట్ నామినేషన్ దాఖలు







అక్షర విజేత, నిజామబాద్ ప్రతినిధి :
పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ గురువారం ప్రారంభం కాగా, జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గానికి సంబంధించి మొదటి రోజు రెండు నామినేషన్లు దాఖలయ్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. స్వతంత్ర అభ్యర్థిగా రాపెల్లి సత్యనారాయణ, విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థిగా భుక్యానందు నామినేషన్ లు వేశారని వివరించారు. తొలి రోజు నామినేషన్లు దాఖలు చేసిన వారిలో ఎన్నికల సంఘం గుర్తింపు లేని వారు కావడంతో వారిని స్వతంత్రులుగా గుర్తిస్తామని ఎన్నికల అధికారులు తెలిపారు. రెండో రోజు శుక్రవారం బిజెపి సిట్టింగ్ ఎంపి ధర్మపూరి అర్వింద్ తన తొలి సెట్ నామినేషన్ దాఖలు చేయనున్నారు.
నేడు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామినేషన్...
కాగా బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. నామినేషన్ అనంతరం పాత కలెక్టర్ గ్రౌండ్ లో బారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి హరిష్ రావు హజరు కానున్నారు. బిఆర్ఎస్ పార్టి ఈ మేరకు ఎర్పాట్లు చేస్తున్నారు.

# ఇంటింట ప్రచారం చేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

అక్షర విజేత, నిజామాబాద్ సీటీ : భారతీయ జనతా పార్టీ (బిజెపి )ఆధ్వర్యంలో నగరంలో గురువారం అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సర్యానారాయణ ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. నగరంలోని 34వ డివిజన్లో దేవి రోడ్, మర్వాడీగల్లీ, కుమ్మర్ గల్లీ, గోదాం రోడ్, అశోక్ నగర్ లో బిజెపి మోదీ సంకల్ప పత్రాన్ని పంచిపెడుతూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. అనంతరం ధన్ పాల్ మాట్లాడుతూ ప్రజలందరు మరోసారి మోదీ పాలనను కోరుకుంటున్నారని, ఏ గడపకు వెళ్లిన, ఎవరిని అడిగిన ఒకటే నినాదం ఔర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అని చెప్తున్నారని, ఎందుకంటే బిజెపి 10ఏళ్ల పరిపాలన ప్రజల గుండెల్లో నిలిచిపోయే ఎన్నో విప్లవత్మక విజయాలు సాధించించిందని, అయోధ్య రామమందిర నిర్మాణం, 370 ఆర్టికల్ రద్దు, సీఏఏ, మహిళా రిజర్వేషన్ బిల్, త్రిబుల్ తలక్ రద్దు, ఇలా ఎన్నో విజయాలు సాధించినప్పటికి, ఈ దేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టాలన్న సంకల్పంతో బిజెపి పార్టీ పని చేస్తుందని అన్నారు. ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేస్తూ 11వ స్థానంలో ఉన్న దానిని ఐదవ స్థానానికి తీసుకురావడం జరిగిందని, ఇవే కాకుండా దేశంలో బిజెపి సంక్షేమ పథకం చేరని ఇల్లు లేదని, గరీబ్ అన్న కళ్యాణ్ యోజన కింద ఉచిత రేషన్, స్వచ్ భారత్ కింద మరుగుదొడ్లు, ఉజ్వల యోజన ద్వారా ఉచిత గ్యాస్, సుకన్య సమృద్ధి యోజన, అవస్ యోజన కింద ఇండ్ల నిర్మాణం, వీధి వ్యాపారులకు ముద్ర లోన్స్ ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సంక్షేమపథకాలు తీసుకురావడం జరిగిందన్నారు. ముఖ్యంగా కరోనా కష్టకాలంలో ఉచిత వాక్సిన్ ఇచ్చి తమ ప్రాణాలు నిలబెట్టిన దేవుడు నరేంద్రమోదీ అని అన్నారు. గడిచిన పదేళ్లలో ఒక్క అవినీతి మచ్చ లేకుండా ఒక్క బాంబు దాడులు లేకుండా పరిపాలిస్తున్న మోడీకే మా ఓటు అని ప్రజలు చెప్తున్నారని, కాంగ్రెస్, బిఆర్ఎస్ మాయమాటలు నమ్మేపరిస్థితిలో ప్రజలు లేరని, ఈ రెండు పార్టీల ధోరణి ఒక్కటే



అని, బిజెపి పార్టీ మోదీ ఈ దేశఅభివృద్ధి కోరుకుంటే, కాంగ్రెస్ పార్టీ దేశ విచ్చిన్నన్ని కోరుకుంటుందని ఏద్దేవా చేసారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలా మోసం తో అధికారంలోకి వచ్చి ఒక్క గ్యారంటీ కూడా అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ కీ ఎన్నికల సమయంలోనే ప్రజలు గుర్తుకు వస్తారని, దమ్మంటే కాంగ్రెస్ 100 రోజుల్లో అమలు చేస్తానన్నా హామీలు నెరవేర్చి ఓట్లు అడగాలని అన్నారు. మోదీ గ్యారంటీ అంటే గ్యారంటీగా అమలు చేసే గ్యారంటీ అని దేశమంతా బిజెపి, మోదీ గారిని విశ్వసిస్తున్నారని, తప్పకుండ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి ఈ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ఓటుతో బుద్ది చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మి నారాయణ, బంటు ప్రవీణ్, పవన్ ముందడ, పగడాల సాయి, మహిళా మోర్చా అసంబ్లీ కన్వినర్ వనిత, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రచార రథాలు ప్రారంభం

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
పార్లమెంటు ఎన్నికలో భాగంగా గురువారం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార రథాలను సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రావి శ్రీనివాస్ ప్రారంభించారు కాంగ్రెస్ పార్టీ ప్రచార రథాలను సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రావి శ్రీనివాస్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా పరిషత్ చైర్మన్ కోనేరు క్రిష్ణ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సిడం గణపతి కాగజ్ నగర్ మండల కో ఆప్షన్ మెంబర్ బాబా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వార్ల తిరుపతి పాల్గొన్నారు





అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE
ENABLE
NOTIFICATION

విజేత
శుక్రవారం ఏప్రిల్ 19,2024
హైదరాబాద్

# దొంగ బాబాని నమ్మి ప్రాణాన్ని కోల్పోయిన బాలుడు...






అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో:
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని తేదీ 16.04.2024 రోజున ఫిర్యాదురాలైన సుల్వ మల్లీశ్వరి నంబాలా గ్రామ నివసురాలు, తన పెద్ద కుమారుడు రిషి వయసు: 11 స. లు తన భర్త అయిన శ్రీనివాస్ నంబాల గ్రామం వద్ద ఉండేవాడు. మల్లీశ్వరి పెద్ద కుమారుడికి ఆరోగ్యం సరిగా లేక బీమ్ రావ్ బాబా ఆశ్రమం పాసిగాం తెసుకెళ్ళి అక్కడ భీమ్ రావ్ పూజలు చేసి ఇచ్చిన ఆయిల్ రాశి వైద్యం చేస్తూ' అక్కడే ఉంచుకున్నాడు. కొంత కాలానికి ఫిర్యాదురాలు తన కుమారుడిని చూపించమని ఆడగగా తన భర్త చూపించకుండా మాయమాటలు చెప్పడంతో అనుమానం వచ్చి తన కుమారుడు కనిపించడంలేదు అని పిర్యాదు ఇవ్వగా. అట్టి పిర్యాదు మేరకు  మిస్సింగ్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టి అనుమనితులైన భీమ్ రావ్ నివాసం పాసిగాం  భర్త అయిన శ్రీనివాస్ ను పిలిచి విచారించగా, సుమారు (3) సం. లు క్రితం శ్రీనివాస్ తన కుమారుడికి వైద్యం చేయించటానికి భీమ్ రావ్ ఆశ్రమం, పాసిగామ్ నందు చేర్పించగా అక్కడ, భీమ్ రావ్ పూజలు చేసి ఇచ్చిన ఆయిల్ రాశి వైద్యం చేస్తే నయం అవుతుంది అని మాయమాటలు చెప్త ఫిర్యాదురాలి కుమారుడిని అక్కడే ఉంచుకొని, ఫిర్యాదు రాలిని వశపరుచుకోవాలనే ఆలోచనతో తన కుమారుడిని చిత్రహింసలకు గురిచేసేవాడు పిర్యాదురాలికి ఫోన్ చేసి రమ్మని వేదించేవాడు. ఫిర్యాదురాలు ఇట్టి విషయం తన భర్తకు చెప్పిన తన భర్త అట్టి భీమ్ రావ్ మాటలు నమ్మి, వినకుండా అక్కడే తన కొడుకుకి వైద్యం కొనసాగించగ ఫిర్యాదురాలి కుమారుడి ఆరోగ్యం క్షీణించి మరణించగా అప్పుడు భీమ్ రావ్ అట్టి విషయం బయటకు తెలిస్తే ఆశ్రమానికి ఎవ్వరూ రారు , ప్రజలలో తన పరువు పోతుందని ఫిర్యాదురాలి భర్త , భీమ్ రావ్ అట్టి విషయాన్ని  చెప్పకుండా అతని శవాన్ని అక్కడే ఆశ్రమంలోనే పాతిపెట్టారు  గురువారం రోజు రెబ్బెన తహసిల్దార్ ఫోరెన్సిక్ నిపుణుల సమక్ష్యంలో అట్టి శవాన్ని పాతిపెట్టిన స్తలంలో తవ్వి చూడగా ఆస్తిపంజరం బయటపడ్డది. దీనితో నిందితులను ఇద్దరినీ మోసం చేసినందుకు చనిపోతాడు అని తెలిసి వైద్యం కొనసాగించి అతని మరణానికి కారణం అయినందుకు, పిర్యాదురాలి కొడుకు మైనర్ అని చూడకుండా అతడిని చిత్రహింసలకు గురిచేసినందుకు, ఇట్టి విషయాలను మల్లీశ్వరి కి చెప్పకుండా దాచినందుకు మల్లీశ్వరిని వశపరుచుకోవాలనే ఉద్దేశంతో తనకు ఫోన్ చేసినందుకు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. తదుపరి విచారణ మేరకు వారిని కోర్టు యందు హాజరు పరుచబడును మరియు నిందితులపై కఠిన చర్యలు తీసుకోబడును అని రెబ్బెన సర్కిల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు తెలిపారు.ప్రజలు ఇటువంటి దొంగ బాబాలను నమ్మి జబ్బులు నయం అవుతాయని వారిని ఆశ్రయించి తమ విలువైన ప్రాణాలను కోల్పోకూడదు అని పోలీస్ వారు ప్రజలకు హెచ్చరించారు

# ఏఆర్ కానిస్టేబుల్ పై చర్యలేవి ..
# బాధితులు ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ నగరంలో ఇటివల పోలీస్ కమీషనరేట్ ఎదురుగా ఏఆర్ కానిస్టేబుల్ ఒకరితో దురుసుగా ప్రవర్తించడమే కాకుండ దాడిచేసి హల్చల్ చేసిన సంఘటన తెలిసిందే. కాని సదరు బాధితుడు ఈ విషయమై అదే రోజు ఒకటవ టౌన్ పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు ఏఆర్ కానిస్టేబుల్ పై ఏలాంటి చర్యలు తీసుకోలేదు ? ఈ నెల 14న నగరంలోని పోలీస్ కమీషనరేట్ ముందు అటు వైపు ఏఆర్ కానిస్టేబుల్ స్కూటిపై వెళ్తుండగా.. కారులో సాయితేజ కుటుంబ సభ్యులతో అటువైపు వెళ్తూన్నారు. ఈ క్రమంలో స్కూటిని డీ కొట్టిందని కారును ఆపి కారులో ప్రయాణిస్తున్న వారితో ఏఆర్ కానిస్టేబుల్ మహిళలని కూడ చూడకుండా దురుసుగా ప్రవర్తించాడు. అంతే కాకుండా ఆర్.సి కార్డును వారి దగ్గర నుంచి బలవంతంగా లాకోన్ని దాడి చేసారని బాధితులు ఆరోపించారు. ఈ విషయమై ఆరగంట పాటు కమీషనరేట్ ఎదురుగా హంగామా జరిగింది. ఒకటవ టౌన్ ఎస్.హెచ్.ఓ విధులు ముగించుకొని ఇంటికి వెళ్ళుతుండగా గోడ జరుగుతున్న విషయాన్ని చూసి వివరాలు తెలుసుకున్నారు. ఏఆర్ కానిస్టేబుల్ నుంచి ఆర్.సి కార్డు తీసుకొని సదరు కారులో ప్రయాణిస్తున్న సాయితేజకు అందజేసారు. అక్కడి నుండి ఏఆర్ కానిస్టేబుల్ ని ఎస్.హెచ్.ఓ తీసుకోవెళ్లి డ్రంక్ అండ్ డ్రైవ్ పరిక్షలు నిర్వహించగా మద్యం సేవించినట్లు నిర్ధారణ అయింది. మాపై ఆకారణంగా దుర్భాషలాడుతూ మాపై దాడి చేసిన ఏఆర్ కానిస్టేబుల్ పై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని అదే రోజు రాత్రి ఒకటవ టౌన్ పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేసారు. సంఘటన జరిగి రోజులు గడుస్తున్న భాదితుసు ఫిర్యాదు చేసిన ఏఆర్ కానిస్టేబుల్ పై ఇప్పటి వరకు ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఈ సంఘటనపై విలేకరి ఎస్.హెచ్.ఓ ను వివరణ కోరగా అసలు బాదితులు ఏలాంటి ఫిర్యాదు మాకు ఇవ్వలేదని చెప్పడం కోసమెరుపు.



14/4/2023

To, The ,
SHO Town one Nizamabad

I Request My name is U. Sai Teja father name U. Santhosh Reddy . My age is 19 . I am Student B. Tech to Vinayak nagar Nizamabad
My going to Vinayak nagar to Konteshwar in car.
While iam going to my destination near commissioner office speed breaker constable whos name ayyub AR constable on the bike who stopped the bike suddenly by breaking. Then my car has touched the bike. Then I stopped my car and went to him to talk but he slaped me on my face and also he talked rouddely to me and my sister on the road and he cought my neck and he said me very badly. And also he behaved badly with my sisters. And also he is "drunk". The another constable from the "cp" office came and [illegible] him that you are doing correct

# హర్వెస్టర్ పై నుండి కింద పడి డ్రైవర్ మృతి

అక్షరవిజేత,పాపన్నపేట
ఆగి ఉన్న హర్వెస్టర్ పై నుండి డ్రైవర్ ప్రమాదవశాత్తు కింద పడగా మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని  గాంధారిపల్లి లో  జరిగింది .ఎస్సై నరేష్ కథనం మేరకు...పంజాబ్ రాష్ట్రానికి చెందిన సుర్జిత్ సింగ్ (49) గత మూడు నెలల నుండి నిజామాబాద్ జిల్లాలోని ఓ వ్యక్తి వద్ద హర్వెస్టర్ డ్రైవర్ గా ఉన్నాడు.గాంధారిపల్లికి యంత్రాన్ని తీసుకొని వచ్చి గ్రామ శివారులో బుధవారం సాయంత్రం పంటను కోసి రాత్రి సమయంలో భోజనం చేయడానికి వరికోత యంత్రం పైకి ఎక్కి పైన కూర్చొని భోజనం చేస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడ్డాడు.ఎస్సై నరేష్ కథనం మేరకు...పంజాబ్ రాష్ట్రానికి చెందిన సుర్జిత్ సింగ్ (49) గత మూడు నెలల నుండి నిజామాబాద్ జిల్లాలోని ఓ వ్యక్తి వద్ద హర్వెస్టర్ డ్రైవర్ గా



ఉన్నాడు.గాంధారిపల్లికి యంత్రాన్ని తీసుకొని వచ్చి గ్రామ శివారులో బుధవారం సాయంత్రం పంటను కోసి రాత్రి సమయంలో భోజనం చేయడానికి వరికోత యంత్రం పైకి ఎక్కి పైన కూర్చొని భోజనం చేస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడ్డాడు. దీంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు.అక్కడే ఉన్న యంత్రం హెల్పర్ సజన్ స్థానికులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి,పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు. సహాయకుడు సజన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.సహాయకుడు సజన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

# ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : తెలంగాణ స్టేట్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ (తెమ) జిల్లా అధ్యక్షులుగా సుంకరి రాజేష్, ప్రధాన కార్యదర్శిగా సంఘంకార్ ధనుంజయ్, కోశాధికారిగా పులి అనిల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికైన వారికి గురువారం టీయుడబ్ల్యుజె జిల్లా కమిటీ తరపున నియామక పత్రాలు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్  (ఐజెయు)కు తెమ అనుబంధంగా  పని చేస్తుందని యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంజీవ్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ స్టేట్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ను బలోపేతం చేయడంలో భాగంగా జిల్లాలో కొత్త కమిటీని ఎంపిక చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సమస్యలపై స్పందించి పని చేయాలని తెమ నూతన బాద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐజేయు కౌన్సిల్ సభ్యులు చింతల గంగాదాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ బొబ్బిలి నర్సయ్య,జి.ప్రమోద్,నిజామాబాదు ప్రెస్ క్లబ్  కార్యదర్శి బైర శేఖర్,ఉపాద్యక్షులు జెట్టి గోవిందరాజు, టీయూడబ్ల్యూజె ఐజెయు జిల్లా ప్రధాన కార్యదర్శి అరవింద్ బాలాజీ, కోశాధికారి సిరిగాద ప్రసాద్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు పాకాల నర్సింలు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సివిల్స్ సాధించిన పద్మశాలి బిడ్డ సాయి కిరణ్



అక్షర విజేత,చొప్పదండి:
కష్టపడి చదివితే లక్ష్యం అనేది చిన్నది అవుతుంది. అందుకు నిదర్శనం పద్మశాలి నిరుపేద కుటుంబం చెందిన రామడుగు వెలిచాల గ్రామం నకు చెందిన పద్మశాలి ముద్దుబిడ్డ నందాల సాయికిరణ్ సివిల్ సర్వీసెస్ లో 27వ ర్యాంక్ సాదించినందుకు చొప్పదండి పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం అద్యక్షులు దండె రాజయ్య అద్వర్యంలో  నందాల సాయికిరణ్ ను ఘనంగా సన్మానించినారు. పద్మశాలి సమాజానికి  కీర్తి ప్రతిష్ఠ తెచ్చిన సాయి కిరణ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాలకవర్గ కమిటి సభ్యులు, పవర్ లూం మండల అద్యక్షులు ఎన్నం మునిందర్, పట్టణ పద్మశాలి సంఘం కోశాధికారి దండె లింగన్న, పవర్ లూం సంఘం గౌరవ అద్యక్షులు ఎలిగేటి శ్రీనివాస్, పట్టణ పద్మశాలి సంఘం సహాయ కార్యదర్శి దూస రాము, దండె సత్యానంద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు కందూర్ ఐలయ్య



అక్షర విజేత కొండపాక
కుకునూరు పల్లి మండలంలోని లకుడారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ కందూరి కనకవ్వ భర్త కందూరి ఐలయ్య గురువారం రాత్రి కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి నర్సారెడ్డి మైలం మైనంపల్లి హనుమంతరావుసమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడిగా సైతం కందూరు ఐలయ్య కొనసాగుతున్నారు
ఈ సందర్భంగా కందూర్ ఐలయ్య మాట్లాడుతూ పేదల కోసం పనిచేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ లో చేరినట్లు ఆయన పేర్కొన్నారు







# కాంగ్రెస్ నామినేషన్ దాఖలు




అక్షరవిజేత, పాపన్నపేట

మెదక్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు తరపున గురువారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, టిపిసిసి నాయకులు ఆవుల రాజి రెడ్డి, మెదక్ మున్సిపల్ చైర్మన్ టి చంద్రపాల్ తదితరులున్నారు.

# బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు నామినేషన్ దాఖలు




అక్షరవిజేత, పాపన్నపేట

మెదక్ పార్లమెంట్ స్థానానికి బిజెపి పార్టీ అభ్యర్థి ఎం రఘునందన్ రావు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, పంజా విజయ్ కుమార్ తదితరులున్నారు.

# బిజెపి తొత్తు పొత్తు పార్టీలను ఓడించండి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రవి పిలుపు




అక్షర విజేత జీలుగుమిల్లి.

బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాల నుండి దేశాన్ని రక్షించేందుకు బిజెపి పొత్తు తొత్తు పార్టీలను ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఏ రవి పిలుపునిచ్చారు గురువారం మండల కేంద్రంలోని సిపిఎం మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు సమావేశానికి మండల కమిటీ సభ్యులు చిట్టి బొమ్మ కొండలరావు సమావేశంలో రవి మాట్లాడుతూ మే 13 జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి పొత్తు తూర్పు పార్టీలను ఓడించడం ద్వారానే రాజ్యాంగాన్ని రక్షించుకోవడం మతసామరస్యాన్ని కాపాడుకోవడం జరుగుతుందన్నారు ఎన్నికల్లో బిజెపి టిడిపి జనసేన వైసిపి పార్టీలను ఓడించడం ప్రతి ఒక్కరు బాధ్యత అన్నారు అందుకు సిపిఎం కార్యకర్తలు ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించడం కోసం సైనికుల గడచిన పదేళ్ల కాలంలో కార్మికులకు వ్యవసాయ కార్మికులకు గిరిజనులకు పేదలకు సంబంధించిన అనేక చట్టాలను రద్దు చేశారన్నారు ప్రభుత్వ రంగ సంస్థల అమ్మేస్తూ ఎన్నికలు వచ్చిన ప్రతిసారి మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ పాబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు ఈ ఎన్నికల్లో బిజెపి వలలో పడకుండా ప్రతి ఒక్కరు విజ్ఞతతో ఆలోచించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు పోలవరం నియోజకవర్గం లో వడంబడుకల్లో భాగంగా కాంగ్రెస్ పోటీ చేస్తుందని అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలకు సృజన లావణ్య గెలుపు కోసం కృషి చేయాలని కోరారు మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు మాట్లాడుతూ ఎన్నికల్లో భాగంగా మండలంలో అన్ని గ్రామాల్లో విస్తృత ప్రచారం గ్రామ కమిటీలను సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు మండలంలోని భూ పోరాట వాటాదారులు పోరాట వాటాదారులు ఇళ్ల స్థలాల వాటాదారులు రైతులు కార్మికులు ఇండియా కూడా అభ్యర్థుల వెలుపు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు రాజమండ్రి దానియేలు సిరి బత్తుల సీతారామయ్య నేలటూరి అప్పారావు కారం నాగ దుర్గ వివిధ గ్రామ శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు

# నూతన వ్యాపార ప్రారంభోత్సవానికి హాజరై ప్రారంభించిన ఎమ్మెల్యే



అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దం తిరుపతి యొక్క నూతనంగా ముస్తాబైన రిలాక్స్ లాడ్జిను గురువారం రోజు చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమా రెడ్డి, కౌన్సిలర్లు, ఎంపిటిసి తారా లక్ష్మణ్, వైస్ ప్రెసిడెంట్ సునీల్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ వేణు, కళ్యాణపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# కేసీఆర్ చే బీ-ఫామ్ అందుకున్న బాజిరెడ్డి గోవర్ధన్




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మాజీ సీఎం కేసీఆర్ చే బీ–ఫామ్ అందుకున్నారు. గురువారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధుల సమక్షంలో బాజిరెడ్డి ఎంపీ అభ్యర్థిగా బీ–ఫామ్ అందుకున్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ లో సీనియర్ పొలిటీషియన్ బాజిరెడ్డి గోవర్ధన్ తొలిసారి పార్లమెంట్ కు పోటి పడుతున్నారు. శుక్రవారం బాజిరెడ్డి తొలి సెట్ నామినేషన్ దాఖలు చేయనుండగా కేసీఆర్ ఆశిస్సులను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, రాజ్య సభ సభ్యుడు సురేశ్ రెడ్డి, ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్, కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు గణేష్ గుప్తా, జీవన్ రెడ్డి, జెడ్పి చైర్మన్లు విఠల్ రావు, దావ వసంత, అలీం, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ పార్లమెంటు స్థానానికి ఐదు నామినేషన్లు దాఖలు ఎన్నికల రిటర్నింగ్ అధికారి-కలెక్టర్ రాహుల్ రాజ్



అక్షరవిజేత, పాపన్నపేట

మెదక్ పార్లమెంటు స్థానానికి మొదటి రోజైన గురువారం ఐదు నామినేషన్లు దాఖలు అయ్యాయని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు తరపున ఒక సెట్ నామినేషన్, బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు ఒక సెట్ నామినేషన్, ఇండిపెండెంట్ అభ్యర్థిగా చిక్కు పల్లీ నవీన్ కుమార్ ఒక సెట్ నామినేషన్, తెలంగాణ ప్రజా శక్తి పార్టీఅభ్యర్థిగా దొడ్ల వెంకటేశం 2 సెట్ల నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు.

# ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్రాగు నీరు సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలి జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్



అక్షర విజేత అలంపూర్

వేసవిలో త్రాగు నీరు సరఫరా చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సంతోష్ మున్సిపాల్ అధికారులను హెచ్చరించారు. గురువారం అలంపూర్ మున్సిపల్ పరిధిలోని 1,7,9 వార్డులల్లో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించి అక్కడ ఉన్న తాగునీటి సమస్యలను అడిగి తెలుసుకుకొన్నరు. అనంతరం తుంగభద్ర నదిలో ఉన్న నీటి నిల్వలను మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే రెండు నెలల పాటు తాగునీటి సరఫరా అంశం కీలకమైనదని, అధికారులు దీనిని దృష్టిలో పెట్టుకొని తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. పనులలో నిర్లక్ష్యం వహిస్తే తీవ్ర చర్యలు తప్పవని సంబంధిత అధికారులను హెచ్చరించారు. నీటి సమస్యలు ఉన్న వార్డులలో స్థానికంగా ఉన్న నీటి వనరులను ఉపయోగించుకునేందుకు చేతి పంపులు, బోరు మోటర్లతో పాటు పైపు లీకేజీల మరమ్మత్తు పనులను చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. లీకేజీల వల్ల త్రాగునీరు కలుషితమవుతున్న పైపులైన్లను వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారు. తుంగభద్ర నదిలో నిలువగా ఉన్న నీటిని పంపింగ్ చేసి, గృహ ఉపయోగాల కొరకు వినియోగించుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. చేపట్టే పనులకు 5 లక్షల నిధులను వెంటనే మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. వేసవి కాలం పూర్తయ్యే వరకు ప్రతిరోజు రెండు వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని తెలిపారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కొరకు అమ్మ ఆదర్శ పాఠశాల, మన ఊరు మనబడి పథకం కింద ఎంపికైన ఈ పాఠశాలల్లో చేపట్టిన పనులను తనిఖీ చేశారు. పాఠశాలల్లో చేపట్టాల్సిన తాత్కాలిక మరమ్మత్తులు, తాగునీరు, ఫ్లోరింగ్, మరుగుదొడ్లు, కిచెన్ షెడ్లతో పాటు డిజిటల్ క్లాస్ రూమ్ లను అయన పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న పనులను పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యే లోగా పూర్తి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ గ్రిడ్ ఈ.ఈ భీమేశ్వర్ రావు , మున్సిపల్ కమిషనర్ సరస్వతి, మున్సిపల్ ఇంజనీర్ మేఘనాథ్ గౌడ్, ఎం.పి.డి.ఓ అబ్దుల్ జబ్బార్, మండల విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కారును వీడి కాంగ్రెస్ లో చేరిక

**- కాంగ్రెస్ సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు అందిస్తాను**

**- వార్డ్ కౌన్సిలర్ ప్రగతి శ్రీ పాల్ రెడ్డి**



అక్షర విజేత మరిపెడ:-

కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా చేరడానికి,ప్రజల అభీష్టం మేరకే బీఆర్ఎస్ పార్టీని వీడి డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేరినట్లు మరిపెడ మున్సిపాలిటీ 9 వ వార్డ్ కౌన్సిలర్ విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి వారి స్వగృహంలో విలేకరుల సమావేశంలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని నాకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చే బాధ్యతలను నెరవేరుస్తూ మరిపెడ మున్సిపాలిటీ 9 వ వార్డ్ కౌన్సిలర్ విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి వారి స్వగృహంలో విలేకరుల సమావేశంలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని నాకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చే బాధ్యతలను నెరవేరుస్తూ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు చేరే విధంగా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అలవాల ఉపేందర్,దేవరశెట్టి లక్ష్మీనారాయణ,వెంకన్న, కారం పూరి ఉప్పలయ్య ఇంకా తదితరులు పాల్గొన్నారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
శుక్రవారం ఏప్రిల్ 19,2024
హైదరాబాద్

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలోఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత



అక్షరవిజేత మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలోగురువారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి ని ప్రస్తుత ఎన్నికల బరిలో పార్లమెంట్ అభ్యర్థిగా ఉన్నటువంటి బలరాం నాయక్ ని సంఘం ఆధ్వర్యంలో కలిసి గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ ఎన్నిసార్లు అడిగినప్పటికీ పద్మశాలి కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన మూడు నెలల లోపుల్నె ఎవరు అడగకుండా పద్మశాలీల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పద్మశాలి సంఘానికి,చేనేత కార్మికుల బతుకులు బాగు చేయడం కోసం ప్రత్యేక పద్మశాలి సంఘ కార్పొరేషన్ను ఏర్పాటు చేయడం జరిగింది.అందుకు మైబాద్ జిల్లా పద్మశాలి సంఘం తరఫున పద్మశాలి సంఘ జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షులు పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న బలరాం నాయక్ ని కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.అదేవిధంగా పద్మశాలీల ఆధ్వర్యంలో త్వరలో ఒక అభినందన సభ సుమారు15వేల మందితో ఏర్పాటుచేసి రాష్ట్ర ప్రభుత్వానికి,రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియజేస్తామని సంఘం జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న తెలియజేశారు.అదేవిధంగాశుక్రవారం మహబూబాబాద్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబాబాద్ వస్తున్న ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని కలిసి పద్మశాలీల కోసం ఒక టెక్స్టైల్ పార్కు200ఎకరాల స్థలంలో నిర్మించాల్సిందిగా కోరుటకై పద్మశాలీలకు అనుమతి ఇవ్వాలని కోరడం జరిగింది.ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేస్తూ పద్మశాలీలందరూ కూడా మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని లక్షమంది పద్మశాలీలు మంది ఏకతాటిపై కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తామని తెలియజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చలమల నారాయణ,పట్టాభి లక్ష్మయ్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దొంతు పురుషోత్తం జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పు శ్రీనివాస్ సలహాదారుడు దొంతు నరేష్ అధ్యక్షుడు కస్తూరి శ్రావణ్ చిన్నగూడూరు మండల అధ్యక్షుడు దాసరి నరేందర్ దాసరి శ్రీనివాస్ వివిధ మండలాల నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగాశ్రీరామనవమి వేడుకలను. అలరించిన పాటలు, నృత్యాలు.





అక్షర విజేత మందమర్రి

భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం సహకారంతో క్రేజీ స్టార్స్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి యాపల్ లోని శ్రీ కోదండ రామాలయం గుడి వద్ద ఏర్పాటు చేసిన శ్రీ సీతారాముల కళోత్సవాలు ఘనంగా జరిగాయి. ముందుగా ఆలయ కమిటీ అధ్యక్షుడు సంగార్తి సంతోష్ జ్యోతి ప్రజ్వలన చేయగా రంగస్థల పూజను నృత్య కళా సమాఖ్య మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రాకం సంతోష్ నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి. ఈసందర్భంగా శ్రీ సాయి నాట్య కళా నిలయం నాట్య గురువు అశ్విని బృందం, నటరాజ నృత్య కళా నిలయం నాట్య గురువు అర్చన బృందంలోని పలువురు చిన్నారులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఆహుతులను అకట్టుకున్నాయి. కోల కృష్ణ ఆర్కెస్ట్రా బృందం పాడిన భక్తి పాటలు, సీనియర్ కళాకారుడు సాదనవేణి ప్రభాకర్, సింగర్ పద్మ పాడిన జానపద గీతాలు, యుట్యూబ్ ఫోక్ స్టార్ తస్లీమా బృందం, అసం కళ్యాణ్ బృందం, ఏ.బి.సి.డి ఎనీబడి కెన్ డాన్స్ బృందం ప్రదర్శించిన జానపద నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ప్రత్యేక ఆకర్షణగా తెలంగాణ ధూమ్ ధాం వ్యవస్థాపకుడు జాతీయ స్థాయి జానపద కళాకారుడు అంతడుపుల నాగరాజు పాల్గొని ప్రసంగించారు. శ్రీ రామ నవమి వేడుకలను

# నీలం మధు గెలుపే లక్ష్యంగా పనిచేయాలి నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ





అక్షర విజేత నంగునూరు:-

నంగునూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తప్పేట శంకర్ ఆధ్వర్యంలో మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథులు నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ పాల్గొని మాట్లాడుతూ సర్వే సత్యనారాయణ తరువాత సిద్దిపేట లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ లేడు కావున ప్రతి కార్యకర్త ఒక సైనికునివలె పనిచేయాలన్నారు. బీసీ లలోని పెదకుటుంభం నుండి వచ్చిన ముదిరాజ్ బిడ్డ కు కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ ఇవ్వడం కాంగ్రెస్ అధిష్టానం గొప్పతనం అని అన్నారు పేద ప్రజలకోసం పనిచేసే నీలం మధును గెలిపించుకుంటే సిద్దిపేట నియోజకవర్గంన్ని అభివృద్ధి లో ముందుకు తీసోకవచ్చని పేర్కొన్నారు.మెదక్ లోక్ సభ సిద్దిపేట నియోజకవర్గం ఎన్నికల బాధ్యులు మాకసూద్ మాట్లాడుతూ నంగునూర్ మండలం లోని కార్యకర్తల బాగా కస్టపడి పనిచేయడం భారీ మెజారిటీ తెచ్చి ఎంపీ ని గెలిపించుకోవాలని కోరారు. ఎన్నికల తరువాత నీలం మధు సిద్దిపేట కార్యకర్తలకు 24 గంటలు అందుబాటులో ఉంటాడని హామీ ఇచ్చాడు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ పనిచేసిన ప్రతి కార్యకర్త కు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటు తగిన గుర్తింపు ఇస్తుందన్నారు. ఖాతా, ఘనపూర్, సిద్దన్నపేట, రాంపూర్, ధర్గాపల్లి గ్రామాలనుండి బిఆర్ ఎస్ పార్టీ టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ పనిచేసిన ప్రతి కార్యకర్త కు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటు తగిన గుర్తింపు ఇస్తుందన్నారు. ఖాతా, ఘనపూర్, సిద్దన్నపేట, రాంపూర్, ధర్గాపల్లి గ్రామాలనుండి బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సుమారు 200 మంది కాంగ్రెస్ లోకి భారీగా చేరరు. ఈ కార్యక్రమం లో బ్లాక్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య,యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పూజల గోపి కృష్ణ, యువజన కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు వాహబ్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్, మంద పాండు,ఎంగందుల యాదగిరి,మహిళ కాంగ్రెస్ జిల్లా నాయకురాలు జహీదా భేగాం, బీసీ సెల్ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు రాగుల కృష్ణ,చెలికాని యాదగిరి,రంగు అశోక్,యాదగిరి,గినేపల్లి శివ,ముస్త్యాల యాదగిరి,మ్యాకల భాస్కర్, చల్ల శ్రీనివాస్ రెడ్డి, ఆరెపల్లి సురేష్, బిక్షపతి, బోనాల ఇస్తరి, రాజిరెడ్డి, ఎల్లారెడ్డి లతో పాటు 200 మంది బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరారు.

## గాగిరెడ్డిపల్లెలో బ్రహ్మంగారి చరిత్ర కళాకారులకు ప్రశంస పత్రాలు అందించిన జిల్లా కమిటీ



అక్షర విజేత: చిగురుమామిడి

చిగురుమామిడి మండలంలోని గాగిరెడ్డి పల్లెలో గత రెండు రోజులుగా గ్రామ కళాకారులచే ప్రదర్శింపబడుతున్న కాలజ్ఞాన తత్వవేత్త శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి సంపూర్ణ జీవిత చరిత్రమండలం రోజులు నిష్ఠతో నేర్చుకొని ప్రదర్శించారు ఈ బ్రహ్మంగారి చరిత్రకు విశేష స్పందన లభించింది కళాకారులు కళాభిమానులు భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని వీక్షించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన కళాకారుల కమిటీ జిల్లా అధ్యక్షుడు వంగ సుధాకర్ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులందరికీ ప్రశంస పత్రాలను అందజేశారు

ఈ కార్యక్రమంలో కళాకారుల కమిటీ మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ జిల్లా సహాయ కార్యదర్శి చందబోయిన పరశురాములు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు సన్నీల్లా వెంకటేష్, అందే స్వామి కళాకారులు మొగిలి, కొమురయ్య, బాలయ్య, చంద్రారెడ్డి, మధుసూదన్, రాజయ్య, మల్లికార్జున్ రెడ్డి, రమేష్, చంద్రయ్య, కుమారస్వామి, తిరుపతి ,మల్లయ్య, అంజయ్య, శ్రీనివాస్, శంకర్, పోచయ్య, కిష్టయ్య, సంపత్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన



అక్షరవిజేత మంథని ప్రతినిధి :-

మంథని వసుమతి రెనీ హాస్పిటల్ బంగారు స్వామి నేతృత్వంలో మంథని మున్సిపాలిటీ శ్రీరామ్నగర్ లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం వారికి ఉచిత మందులను పంపిణీ చేశారు, బిపి షుగర్ పరీక్షలు ఉచితంగా చేశారు.ఈ శిబిరంలో వైద్యులు ఎంబిబిఎస్ డాక్టర్ మునిరుద్దీన్ పాషా, ఆసుపత్రి సిబ్బంది వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ నగర్ పెద్దమనుషులు, శ్రీనివాస్ రమణ రాజు రాజేష్ శ్రీకాంత్ వెంకటరమణ మరియు ఆసుపత్రి నిర్వాహకులు ఆర్ల శేఖర్, శ్రీధర్ మరియు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ పక్షాన మొదటి నామినేషన్ సెట్ దాఖలు... మెదక్ ఎన్నికల అధికారికి నామినేషన్ సెట్



అక్షర విజేత పటాన్చెరు

మొదట మెదక్ పట్టణంలోని దత్తాత్రేయుని దేవాలయంలో పూజల అనంతరంమెదక్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేసిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, నర్సాపూర్ ఇంచార్జ్ రాజిరెడ్డి,మెదక్ డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,మెదక్ మునిసిపల్ చైర్మన్ చంద్రపాల్.మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గారి పక్షాన మొదటి సెట్ నామినేషన్ పత్రాలను ఆయన తరుపున మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ అధ్వర్యంలో ఎన్నికల అధికారి రాహూల్ రాజ్ కు అందచేసారు. ఈ మేరకు మైనంపల్లి రోహిత్ నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజి రెడ్డి, మెదక్ డిసిసి అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ,మెదక్ మున్సిపల్ ఛైర్మెన్ చంద్ర పాల్ తో కలిసి మెదక్ కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి రాహూల్ రాజ్ కు పత్రాలు అందజేసి నామినేషన్ దాఖలు ప్రక్రియను పూర్తి చేశారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.